ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.05.06.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని ఈరోజు న్యూఢిల్లీలోని భగవాన్ మహావీర్ వనస్థలి ఉద్యానవనంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక మొక్కలు నాటుతారు.
2. జమ్మూ కాశ్మీర్ లో రైలు అనుసంధానాన్ని మెరుగుపరిచేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా నిర్మించిన కాట్రా - శ్రీనగర్ రైలు మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు ప్రారంభిస్తారు.
3. జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
4. జకార్తాలోని ఇస్టోరా గెలోరా బంగ్ కర్నోలో జరుగుతున్న ఇండోనేషియా ఓపెన్ బ్యాడ్మింటన్‌లో భారత షట్లర్ పి.వి. సింధు, థాయ్ షట్లర్ - పోర్న్‌పావీ చోచువాంగ్ ప్రీ-క్వార్టర్ ఫైనల్ లో తలపడుతున్నారు.

----------------------

**PM -PLANTATION**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు న్యూఢిల్లీలోని భగవాన్ మహావీర్ వనస్థలి పార్క్ లో ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొక్కలు నాటుతారు. 700 కిలోమీటర్ల ఆరావళి శ్రేణిని తిరిగి అడవులుగా మార్చే లక్ష్యంతో చేపట్టిన ఆరావళి గ్రీన్ వాల్ ప్రాజెక్టులో ఇది ఒక భాగం.

---------- బైట్ నరేంద్ర మోదీ ---------

ఢిల్లీ, రాజస్థాన్, హర్యానా, గుజరాత్ రాష్ట్రాల్లో 29 జిల్లాల్లో ఐదు కిలోమీటర్ల బఫర్ ప్రాంతంలో పచ్చదనాన్ని విస్తరించడం, అడవుల పెంపకం, నీటి వనరుల పునరుద్ధరణ ద్వారా జీవవైవిధ్యాన్ని పెంచడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఈ ప్రాజెక్టు - స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారికి ప్రయోజనం చేకూరుస్తుంది. అలాగే ఢిల్లీ ప్రభుత్వ కాలుష్య రహిత రవాణా కార్యక్రమంలో భాగంగా ప్రవేశపెట్టిన 200 ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభిస్తారు.

**NSD**

---------------------

## PM- World Environment Day

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ ధరిత్రిని రక్షించడానికి అందుకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి ప్రయత్నాలను మరింత ముమ్మరం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను కోరారు. పర్యావరణాన్ని పరిరక్షించడం గురించి సోషల్ మీడియాలో మాట్లాడుతూ మోదీ.. పర్యావరణాన్ని పచ్చగా, మెరుగ్గా మార్చడానికి అట్టడుగు స్థాయిలో పనిచేస్తున్న వారందరినీ అభినందించారు.

**NSD**

---------------------

## WORLD ENVIRONMENT DAY

ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా భూమాతను, ప్రకృతిని కాపాడేందుకు ప్రపంచవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తొలగించాలని ఈ ఏడాది ఇతివృత్తంగా నిర్ణయించారు. పర్యావరణాన్ని కాపాడే

చర్యల్లో భాగంగా ఐక్య రాజ్య సమితి 1973 నుంచి జూన్ 5ను ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా పాటిస్తుంది.

**NSD**

---------------------

## JAMMU-PM-RAIL LINK

జమ్మూ కాశ్మీర్ లో రైలు అనుసంధానాన్ని మెరుగుపరిచేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా నిర్మించిన కాట్రా - శ్రీనగర్ రైలు మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు ప్రారంభిస్తారు. జమ్ములో ఇది ఒక చారిత్రాత్మకమైన ఘట్టం కానుంది. ప్రపంచంలోనే అతి ఎత్తైన రైల్వే వంతెన చేనాబ్ బ్రిడ్జిని కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. కాట్రా స్టేడియంలో బహిరంగ సభను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగిస్తారు.

**NSD**

---------------------

## పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్నాయని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని పార్లమెంటరీ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఈ సమావేశ తేదీలను నిర్ణయించినట్లు వెల్లడించారు.

**NSD**

---------------------

## GOVT CENSUS

2027లో జనాభా గణనతో పాటు - కులాల గణనను కూడా రెండు దశల్లో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనాభా గణనను 2027 మార్చి 1వ తేదీన ప్రారంభిస్తారు. లద్దాఖ్, జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి కొన్ని మంచు ప్రాంతాల్లో 2026 అక్టోబర్ 1వ తేదీన జనాభా గణన ప్రారంభిస్తారని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో

తెలిపింది. ఈ మేరకు ఈ నెల 16న అధికారిక ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నారు. 2011లో రెండు దశల్లో చివరి సారి జనాభా గణన జరిగింది.

**NSD**

---------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------

**PM**

11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వం - ప్రజలను పేదరికం నుండి అభ్యున్నతి దిశగా తీసుకెళ్లేందుకు చేపట్టిన కీలక చర్యలు, మౌలిక సదుపాయాలను గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వివరించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, జన్ ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాలు - గృహనిర్మాణం, వంట గ్యాస్, బ్యాంకింగ్, ప్రజల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచాయని సోషల్ మీడియా పోస్ట్ లో మోదీ పేర్కొన్నారు.

**NSD**

---------------------

**RAILWAY- E- AADHAAR**

తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునేందుకు ఈ-ఆధార్ ధ్రువీకరణను త్వరలో ప్రారంభిస్తామని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. అసలైన ప్రయాణికులకు బెర్తులు ఖాయం చేసేందుకు ఇది దోహదపడుతుందని సోషల్ మీడియా పోస్టులో తెలిపారు.

NSD

---------------------

**INDIA - ECOSOC**

2026-28 సంవత్సరాలకు సంబంధించి - ఐక్య రాజ్య సమితికి చెందిన ఆర్థిక సామాజిక మండలికి - భారత్ ఎంపికైంది. ఈ సందర్భంగా ఏకో సాక సభ్య దేశాలకు - విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, సామాజిక అంశాలపై విధానాలు రూపొందించడంలో ఈ మండలి కీలకంగా వ్యవహరిస్తుంది.

NSD

---------------------

**INDONESIA OPEN - BADMINTON**

జకార్తాలోని ఇస్టోరా గెలోరా బంగ్ కర్నోలో జరుగుతున్న ఇండోనేషియా ఓపెన్ బ్యాడ్మింటన్‌లో భారత షట్లర్ పి.వి. సింధు, థాయ్ షట్లర్ - పోర్న్‌పావీ చోచువాంగ్ మధ్య ప్రీ-క్వార్టర్ ఫైనల్ లో తలపడుతున్నారు. మొదటి గేమ్‌ను 22-20 తేడాతో గెలుచుకున్న సింధు మ్యాచ్‌లో ముందంజలో ఉంది. భారత జంట ట్రీసా జాలీ గాయత్రి గోపీచంద్ త్వరలో మహిళల డబుల్స్ ఈవెంట్‌లో రౌండ్ ఆఫ్ 16లో జపాన్ జంట మయు మట్సుమోటో, యుకీ ఫుకుషిమాతో తలపడనున్నారు. పురుషుల డబుల్స్‌లో, భారత జంట చిరాగ్ శెట్టి - సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి ఈ మధ్యాహ్నం డానిష్ జంట రాస్మస్ క్జార్, ఫ్రెడెరిక్ సోగార్డ్‌తో తలపడతారు.

NSD

---------------------

**IMD-WEATHER**

భారత ఈశాన్య ప్రాంతంలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న ఆరు రోజులు తేలికపాటి నుండి ఒక మాదిరి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. జమ్మూ కాశ్మీర్, లడఖ్, గిల్గిట్, బాల్టిస్తాన్, ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్,

ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, తూర్పు రాజస్థాన్, కర్ణాటకలలో కూడా రాబోయే కొన్ని రోజుల పాటు ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని IMD తెలిపింది. ఈ నెల 7 నుండి 9 వరకు ఒడిశా, పశ్చిమ రాజస్థాన్‌లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

---------------------

## EVE. ALL PARTY DELEGATION

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్లిన భారత అఖిల పక్ష బృందాల్లో ఐదు బృందాలు తిరిగి వచ్చాయి. ఆయా దేశాధినేతలు, అధికారులు,మేధావులతో సమావేశమై పాకిస్తాన్ తీరును భారత ఎంపీలు ఎండగట్టారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీకి NCP ఎంపీ సుప్రీయా సులే ధన్యవాదాలు తెలిపారు. ఉగ్గవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో దేశామంతా ఐక్యంగా నిలిచిందని ఆమె తెలిపారు. ఉగ్రవాదంపై భారత్ పోరాటాన్ని ప్రపంచదేశాలు ప్రశంసించాయని అఖిల పక్ష బృందంలో సభ్యుడైన బీజేపీ ఎంపీ రాజీవ్ ప్రతాప్ రూడీ తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని అఖిల పక్ష బృందం వాషింగ్టన్ చేరుకుంది.

**NSD**

---------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

Prime Minister Narendra Modi will lead a special tree plantation drive at Bhagwan Mahavir Vanasthali Park in New Delhi today on the occasion of World Environment Day. The Prime Minister will plant a Banyan sapling under the Ek Ped Maa Ke Naam initiative. This will be a part of the Aravalli Green Wall project which aims to reforest the 700 kilometers Aravalli range. More from our correspondent-

**[(null) - 0815- PALLAVI - ]**

***The project is intended to spread green cover in the five kilometers buffer area around the Aravalli hill range in 29 districts of four states including Delhi, Rajasthan, Haryana, and Gujarat. It aims to boost biodiversity of the Aravallis with afforestation, reforestation and restoration of water bodies. It also aims to improve the soil fertility, water availability and climate resilience of the region. The project will benefit the local communities by providing them with employment and income generation opportunities. with Rahisuddin, Pallavi Singh Parmar, Akashavani News, Delhi.***

The Prime Minister will also flag off 200 electric buses under Delhi Government's sustainable transport initiative, promoting clean urban mobility and symbolizing the nation’s collective responsibility towards ecological balance.

**<><><>**

On the World Environment Day, Prime Minister Narendra Modi urged the people to deepen their efforts towards protecting the planet and overcoming the challenges, which are being faced nowadays. Sharing a video on his social media platform, about protecting the environment, Mr. Modi complimented all those working at the grassroots to make the environment greener and better.

**<><><>**

India has been elected to the Economic and Social Council (ECOSOC) of the United Nations for the period from 2026-28. The council is at the heart of the UN’s mechanism to advance the three dimensions of sustainable development - economic, social and environmental. External Affairs Minister Dr. S Jaishankar has thanked member states for their overwhelming support and reposing their trust in India.

**<><><>**

Railway Minister Ashwini Vaishnaw has said that Indian Railways will soon

start using e-Aadhaar authentication to book Tatkal tickets. In a social media post, Mr Vaishnaw said that this will help genuine users get confirmed tickets during need.

**REV. PM GARIB KALYAN**

Prime Minister Narendra Modi today highlighted the pathbreaking steps taken by the government for the upliftment of people from poverty and its focus on empowerment, infrastructure and inclusion. **Mr. Modi's government at Centre has completed 11 years of Garib Kalyan, fostering good governance and welfare of the poor**. In a social media post, Mr Modi wrote initiatives like PM Awas Yojana, PM Ujjwala Yojana, Jan Dhan Yojana and Ayushman Bharat have enhanced access to housing, clean cooking fuel, banking and healthcare. He added that the push for Direct Benefit Transfer, digital inclusion and rural infrastructure has ensured transparency and faster delivery of benefits till the last mile. Mr Modi emphasized the role of these initiatives in helping over 25 crore people defeat poverty. He reiterated government's commitment to build an inclusive and self-reliant India, where every citizen has the opportunity to live with dignity.

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast with isolated heavy rainfall over Northeast India today and light to moderate rainfall for the next six days. IMD said that similar weather conditions are also likely over Jammu and Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Himachal Pradesh, Uttarakhand, Punjab, Haryana, Delhi, Chhattisgarh, East Rajasthan, and Karnataka during the next few days.

The weather department has forecast dust-raising winds over West Rajasthan till 9th of this month. Heat wave conditions are likely to prevail over Odisha today and over West Rajasthan from the 7th to the 9th of June. Meanwhile, IMD forecast party clouds weather for National Capital and its adjoining areas today.

**INDONESIA OPEN - BADMINTON**

In Indonesia Open Badminton, the pre-quarterfinal match between star Indian shuttler P V Sindhu and Thai shuttler Pornpawee Chochuwong is currently underway at Istora Gelora Bung Karno in Jakarta. Sindhu is leading the match after winning the first game by 22-20. Moreover, Indian pair of Treesa Jolly and Gayatri Gopichand will face Japanese pair of Mayu Matsumoto and Yuki Fukushima in Round of 16 of Women's Doubles event shortly. In Men's Doubles, Indian pair of Chirag Shetty and Satwiksairaj Rankireddy is also scheduled to face Danish pair of Rasmus Kjær and Frederik Søgaard this afternoon.